జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026 | పేజీలు: 6







# ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి

-పారదర్శక కౌంటింగ్‌కు కలెక్టర్ కఠిన ఆదేశాలు
- మాక్ కౌంటింగ్‌తో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ.. ఉదయం 6 గంటలకే కేంద్రాలకు హాజరు కావాలని ఆదేశం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పూర్తిస్థాయి పారదర్శకతతో, క్రమబద్ధంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో కౌంటింగ్ సిబ్బందికి మాక్ కౌంటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లకు ప్రాయోగిక శిక్షణ అందించి ఓట్ల లెక్కింపు విధానంపై పూర్తి అవగాహన కల్పించారు. ఎన్నికల

-మిగతా 2లో..

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- బస్తీ దవహానాలతో.. కాలనీవాసులకు మెరుగైన వైద్యం
- విద్యా వైద్యం క్రీడలపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర క్రీడలు.. పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- అచ్చంపేట పట్టణ అభివృద్ధి ఏకైక లక్ష్యం
- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

2 లో



## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన

# భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

-స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్ర్రంల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు.
-ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.
నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా

-మిగతా 2లో..




# కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

- 480 మంది పోలీసులతో మూడంచెల బందోబస్తు
- పాలమూరు విశ్వవిద్యాలయం వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు.. విజయోత్సవ ర్యాలీలకు పూర్తిగా నిషేధం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం పాలమూరు విశ్వవిద్యాలయం, బండమీదిపల్లి వద్ద నిర్వహించనున్న

-మిగతా 2లో..



# ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి

నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వార్డు వారీగా లెక్కింపు సజావుగా సాగేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
పాలమూరు విశ్వవిద్యాలయంలో మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు మూడు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6 గంటలకల్లా తమ కేంద్రాలకు హాజరుకావాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును చేపట్టి, అనంతరం పోలింగ్ కేంద్రాలు--వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరవాలని చెప్పారు. ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా లెక్కించాలనీ, చెల్లిన ఓట్లను మాత్రమే అభ్యర్థుల గుర్తుల ప్రకారం వేరు చేయాలనీ, చెల్లని ఓట్లపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారమే కొనసాగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మూడంచెల భద్రత కల్పించినట్లు తెలిపారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సిబ్బందికి ఆదేశించారు.
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డీవో నవీన్, డీపీఓ వెంకట్ రెడ్డి, డీఈఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి, పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలకు స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. విద్యా వైద్యం క్రీడలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని మంత్రి వ్యాఖ్యానించారు. అచ్చంపేట కేంద్రంలో సిసి రోడ్డు మినీ పార్క్ బస్తీ దవాఖానాల శ్రీకారంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట పలు కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి వార్డు అభివృద్ధి చెందాల ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బస్తీ దవాఖానాల ప్రారంభోత్సవంతో కాలనీవాసులకు మెరుగైన సేవలు అందుతాయని.. వాటిని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత అన్ని వార్డులో మౌలిక వసతులతో పాటు, సీసీ రోడ్లు డ్రైనేజీ పార్కులు స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

**మత్స్యకారుల సంఘాలతో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ**

చంద్రసాగర్ ఫిష్ ఫామ్ వద్ద మంత్రి వాకిటి శ్రీహరి మత్స్యకార సంఘాలతో ప్రత్యేక భేటీ అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి దృష్టికి మత్స్యకారులు తమ సమస్యలను తీసుకొని రాగా, మత్స్యకారుల సమస్యలను విడుదలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మత్స్యకారులు ఆర్థిక పురాపుష్టి చందేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.
మంత్రిని స్వాగతించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ:
రాష్ట్ర క్రీడల శాఖ పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరికి పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మంత్రికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ మాజీ ఎంపీపీ రామనాథం వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. జిల్లా పోలీసు అధికారి దరావత్ జానకి ఈ వివరాలు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 480 మంది పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్) 163 ప్రకారం నిషేధాజ్ఞలు (సెక్షన్ 144) శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని చెప్పారు.లెక్కింపు కేంద్రానికి వచ్చే అభ్యర్థులు, ఎన్నికల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అగ్గిపెట్టెలు, లైటర్లు, సిరా సీసాలు, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏ వస్తువులనైనా కేంద్రంలోకి తీసుకురావడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, ద్విచక్ర వాహన ర్యాలీలు, శబ్ద వాయిద్యాలు, బాణాసంచా కాల్చడం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి న్యాయస్థానానికి తరలిస్తామని తెలిపారు.
లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తుతో పాటు త్వరిత స్పందన బృందాలు, శునక దళం, బాంబు నిర్వీర్య బృందాలు, ప్రత్యేక దాడి దళాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.
మహబూబ్‌నగర్ పట్టణం, భూత్పూర్, దేవరకద్ర ప్రాంతాల్లో ఫలితాల అనంతరం గెలుపు--ఓటముల నేపథ్యంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముఖ్య ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పహారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
ఈ సందర్భంగా గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం వద్ద ఓట్ల లెక్కింపుకు నియమించబడిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా పోలీసు అధికారి జానకి బందోబస్తు సూచనలు ఇచ్చి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు అధికారి ఎన్‌బి రత్నం, ఆయుధ రిజర్వ్ అదనపు పోలీసు అధికారి సురేష్ కుమార్, ఉప పోలీసు అధికారులు వెంకటేశ్వర్లు, గిరిబాబు, రమణా రెడ్డి, రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన**

# భద్రతా ఏర్పాట్లు

ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.
స్ట్రాంగ్ రూమ్ వద్ద, సిసి కెమెరాలు, ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 దీచీూా (144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపులుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు అని మోడల్ కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు.కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మీడియా పాయింట్ మరియు మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కేవైసి తో సురక్షిత బ్యాంకింగ్ వైపు తొలి అడుగు

**– ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో అడ్డాకల్‌లో వాకథాన్, అవగాహన శిబిరం**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి బ్యూరో ) : ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా "కేవైసి -- సేఫ్ బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు" అనే థీమ్‌తో అడ్డాకల్‌లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌బిఐ అడ్డాకల్ శాఖ సమన్వయంతో లీడ్ బ్యాంక్ ఆఫీస్ ఆధ్వర్యంలో జీపీ అడ్డాకల్, ఎంపిడిఓ కార్యాలయాల సహకారంతో వాకథాన్ నిర్వహించారు. ఎస్‌బిఐ అడ్డాకల్ బ్రాంచ్ వద్ద బస్ స్టేషన్ నుంచి జీపీ అడ్డాకల్ వరకు నిర్వహించిన వాకథాన్‌లో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని ఆర్థిక భద్రతపై సందేశాలు ఇచ్చారు. అనంతరం జీపీ అడ్డాకల్‌లో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌బిఐ ఎల్‌డిఓ దేబోజిత్ బారువా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డిఎన్ చంద్రశేఖర్, ఎస్‌బిఐ అడ్డాకల్ బ్రాంచ్ మేనేజర్ వి మణిదీప్, సర్పంచ్ దశరథ్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ సాయి సాగర్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి తదితరులు హాజరయ్యారు.

శిబిరంలో భాగంగా కేవైసి, ఓ వీ డి పత్రాల ప్రాముఖ్యత, కాలానుగుణంగా కేవైసి నవీకరణ అవసరం, సెంట్రల్ కేవైసి రిజిస్ట్రీ (సికేవైసి) ద్వారా కేవైసి/రీ – కేవైసిసులభతరం చేసే విధానం, పనిచేయని ఖాతాల పునరుద్ధరణ, డిజిటల్ బ్యాంకింగ్ సేవల వినియోగం, సైబర్ మోసాల నివారణ చర్యలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు.
ప్రజలు బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగిస్తూ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



## కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ ల రద్దుకై సిఐటియు ర్యాలీ

**కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

పట్టణ పరిధిలో ఉన్న ఆర్డీవో కార్యాలయం నుండి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు కార్మికులకు మరణ శాసనంగా చర్చిల జీవో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గురువారం రోజు ఆర్డిఓ కార్యాలయం నుండి సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ చివరస్త లో వారికి ఉన్న సమస్యల పైన ప్రభుత్వానికి వివరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 సంవత్సరము బి.వి. జి. శ్రీరామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు. ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ప్రభుత్వానికి తెలియపరిచారు. రాజ్యాంగ విలువల కాపాడుకుందాం కార్మిక రైతు సంఘాలు భారత రాజ్యాంగ విలువలను ద్వస్వం చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రయత్నాలను అడ్డుకుందామని సిఐటియు అధ్వారంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ చివరిస్తూ వరకు ర్యాలీగా నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె జరుగుతుంది ఈ సందర్భంగా కొల్లాపూర్ లో సిఐటియు ఆదివారంలో కార్మిక చట్టాల సవరణ ద్వారా భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం భద్రత వంటి అంశాలను దస్వం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రల ప్రయత్నాలను కార్మిక వర్గం ఐక్యతగా ఉండి అడ్డుకోవాలన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛ లేకుండా కనీస వేతనాలు పొందే ఆర్థిక సమానత్వం లేకుండా ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వానికి నిరసనలుగా వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి కార్మిక సంఘాలు ధర్నాలు రాస్తారోకాలను చేసే కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన జీవోలు రద్దు చేయాలని సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డాయి. నాడు సామ్రాజ్య వాదులతో పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం అన్యాయం అన్నారు కేంద్ర కార్మిక సంఘాలతో కనీసం చర్చలు లేకుండా సమిష్టి భాగ్యస్వామ్యం లేకుండా ఏకపక్షంగా కార్మిక చట్టాలను రద్దు చేసి రాజ్యాంగ మౌలిక స్వరూపాలాన్ని



బంధం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. ఒకవైపు కార్మిక చట్టాలను రద్దు చేసి మరోవైపు దేశ రైతన్న కార్పొరేట్ కారణ శక్తులకు అప్పజెప్పేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తుందని వివరించారు, దేశభక్తి ధర్మ ముసుగులో కార్మికుల సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రజల ఉపాధికి గండి కొట్టే విధంగా తీసుకువచ్చిన బిల్లులను తీసుకువచ్చి ప్రజల జీవన ప్రమాణాలను తగ్గించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు, లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధా విధంగా కొనసాగించాలని ప్రభుత్వ రంగ స్థలాల ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేల ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి కూలీలకు కనీస కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని జాతీయ విత్తన విద్యుత్ బిల్లులను తక్షణమే ఉపసాహారించుకోవాలని ర్యాలీలో కేంద్ర ప్రభుత్వాన్ని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు బృందం అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి బయలుదేరిన శివ స్వాములు

**ఆటపాటలతో అంగరంగ వైభవంగా శివ స్వాములు**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో వివిధ కాలనీల నుండి శివ స్వాములు గురువారం రోజు దేవాలయా సన్నిధిలో శ్రీశైల మల్లన్న స్వామి దర్శనానికి గురుస్వాముల ద్వారా ఇరుముడి వేయించుకుని తలపైన మొక్కుబడులను పెట్టుకొని శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరిన స్థానిక శివ స్వాములు. కొల్లాపూర్ జగజీవన్ రావు విగ్రహం సెంటర్ లో డీజే సౌండ్ సిస్టం తో శివయ్య పాటలతో ఆటపాటలతో శివ స్వాములు అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకుంటూ శివమాలలో ఉన్న దీక్షను శ్రీశైల మల్లికార్జున స్వామి కి సమర్పించడానికి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరిన శివ స్వాములు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**ఇటిక్యాల/ఎర్రవల్లి:(ప్రజా జ్యోతి)ఫిబ్రవరి12**

:ఎర్రవల్లి మండల కేంద్రంలోని

నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గురువారం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అనిత కృష్ణ సాగర్,ఉపసర్పంచ్ మద్దిలేటి గౌడ్,విద్యుత్ శాఖ ఏఈని శేఖర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు,లో వోల్టేజ్ సమస్య పలు కాలనీలకు కొత్త విద్యుత్ స్తంభాలు వే యించాలని,అలాగే కొన్ని చోట్ల వైర్లు సాగి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు,ఈ సమస్యలు త్వరగాతిన పరిష్కరించాలని ఏఈని కోరారు,దీనిపై స్పందించిన ఏ ఈ శేఖర్ సమస్యలను పరిష్కరించి తగిన చర్యలు తీసుకుంటామని వారి కి హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో:గ్రామ పెద్దలు లక్ష్మన్న,రాముడు, వెంకటన్న,నాగన్న,దశరథం సాగర్,యన్ నరేష్,ముష్టి రవి,జె పరుశరామ్,తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

**అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు**

**అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం**

**సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ**

**పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం**

**కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించి ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ప్రభుత్వ సమాచారం.గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగాగాడితప్పింది.

చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ సమాచారం.ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్‌ఎం, స్కూల్ సైన్స్




టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి అని రాష్ట్ర ప్రభుత్వ సమాచారం.

## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా ధన్వాడ మండల్

**ధన్వాడ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్--2026 క్రీడాపోటీలు స్థానిక కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకులంలో ఘనంగా నిర్వహించబడ్డాయి బాస్కెట్‌బాల్ నెట్‌బాల్ ఫుట్‌బాల్ సాఫ్ట్‌బాల్ హ్యాండ్‌బాల్ అట్యాపట్యా మరియు చెస్ క్రీడాంశాలలో జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 120 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబర్చారుపోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు డా ఎం రామ్మోహన్ గౌడ్ తెలిపారు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 20 నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు నారాయణపేట జిల్లా తరఫున ఎంపిక చేసినట్లు తెలిపారుపోటీల్లో ఫుట్‌బాల్ విభాగంలో ధన్వాడ మొదటి స్థానం మక్తల్ రెండో స్థానం సాధించగా నెట్‌బాల్‌లో ధన్వాడ ప్రథమ స్థానం గుండుమల్ ద్వితీయ స్థానం దక్కించుకుంది హ్యాండ్‌బాల్‌లో ధన్వాడ మొదటి దామరగిద్ద రెండో స్థానాలు పొందాయి అట్యాపట్యా విభాగంలో ధన్వాడ ప్రథమ స్థానం మక్తల్ ద్వితీయ స్థానం సాధించాయి ఇతర క్రీడాంశాల్లో కూడా జిల్లా జట్లను ఎంపిక చేశారు అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ధన్వాడ మండలం ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిందిఈ కార్యక్రమంలో జిల్లా డీవైఎస్ఓ శెట్టి వెంకటేష్ గ్రామ సర్పంచ్ భీమయ్య గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి ఎంపీడీవో ఎంఈఓ గాయత్రి గిరిజన జిల్లా ఏజీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్షులు శెట్టి రమేష్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫుట్‌బాల్ కార్యదర్శి భాను కిరణ్ కొండాపూర్ రెజ్లింగ్ సెక్రటరీ రవి గురుకుల ప్రిన్సిపల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12:**
ఎల్ఐసి ఉద్యోగులు వంద శాతం జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు.ఇట్టి సమ్మెలో దీ=ూచీజఎ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ..కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025, వి బి జి - రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈరోజు మన ఎల్ఐసి ఆవరణలో ఎల్ఐసి ఉద్యోగులు 100% ఈ సమ్మెలో పాల్గొన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్నినిరాయుదులను చేసి పెట్టి పడుదారులకు పారిశ్రామికవేత్తలకు మతోన్మాద కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగానే విరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది ఈ ప్రభుత్వం.వాటి స్థానంలో నాలుగు లేబర్ కొడ్లను ఆరు సంవత్సరాల క్రితం 2019, 2020 సంవత్సరాలలో) తెచ్చింది వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగాము.కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోర్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచింది. కార్పొరేట్ల ప్రయోజనాలు, వారి లాభాలు పెంచేందుకే 2025 నవంబర్ 21న లేబర్ కోర్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేసింది.

2025 శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసే సమయంలో హడావుడిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేసింది.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రామ్ రామ్ జి స్కీములు తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపింది.ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చేయాలని చూస్తున్నది. విద్యుత్ సౌవరన బిల్లు 2025 విత్తన సవరణ చట్టం ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను బిల్లులను తీసుకొచ్చి శ్రవజీవులపై దాడి చేసింది పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను చావదెబ్బ కొట్టింది ఈ కేంద్ర ప్రభుత్వం.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో 40 కోట్ల సంగటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికి పోయేలా కార్పొరేట్లు లాభాలు వేసుకోవడానికి మార్గం సుగమం చేసింది. కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ దౌర్జన్య పూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను పూచిక పుల్లల తీసి పారేశారు. బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం- 1926 ప్రకారం యూనియన్లు ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారు కానీ ఈ లేబర్ కోడ్స్ లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు.ఉద్యోగ భద్రత పట్ల యజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారు.హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మినెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారు.కోర్ ఆక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం చట్టపరం



చేశారు.ఫిక్స్ టర్మ్ ఉపాధిని శాశ్వతం చేసింది.ఈ విధానం వల్ల పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. కార్మికులు 100 శాతం మంది కార్మికులు పనిచేసే పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని నిబంధనను ఎత్తేసి 300 పెంచారు.లేబర్ అధికారుల కోరలు పీకి పెసిలిటేటర్ గా మార్చి వారిని మధ్యవర్తులుగా రాయబారాలు చేసే అనామకులుగా నియమించారు.లేబర్ కోడ్ రద్దుచేసి వాటి స్థానంలో పారిశ్రామిక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నారు.ఆ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులు అమలు కాకుండా ఉండేందుకు అపరిమితమైన అధికారాలు ఆయా ప్రభుత్వాలకు కట్టబెట్టారు అని రంగారావు గారు అన్నారు.కార్మికుల కనీస వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత నుండి యజమాన్యాలు చట్టబద్ధంగా తప్పించుకునేందుకు పలు మార్గాలను సృష్టించారు. కనీస వేతనాలకు బదులుగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం అమలు చేయనున్నట్లు లేబర్ కోడులలో పేర్కొన్నారు. కనీస వేతనాల నిర్ణయానికి ఇప్పటివరకు ఉన్న సిఫారసులు 1957 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు, 1992 నాటి రాప్తా కోర్స్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు ఇచ్చారు.ఎన్ని పని గంటలు ఉండాలో ఎప్పుడు విరామం ఉండాలో ఎంత స్పీడ్ ఓవర్ టైం ఉండాలి ప్రభుత్వమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం యొక్క పోరాట స్ఫూర్తిని నేటి కార్మిక వర్గానికి తెలియకుండా చేసే ప్రయత్నాలకు పూనుకున్నారు.మన రాష్ట్రంతో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాలలో పని దినాన్ని 10 గంటలకు, స్ప్రెట్ ఓవర్ టైం 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణలు చేశారు.ఈ లేబర్ కోడ్లను ఈఎస్ఐ, పిఎఫ్,గ్రాటిటీ,పెన్షన్ మరియు ప్రసూతి ప్రయోజనాల వంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తాయి.ఇవి అమలు అయితే అధిక శాతం కార్మికులకు చట్టపరంగా సామాజిక భద్రత పరిధి నుండి గెంటి వేయబడతారు లేబర్ కోడుల వల్ల అసంఘటితరంగా కార్మికులకు అనేక ప్రయోగాలు లభిస్తాయని మోడీ ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తోందని రంగారావు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ నర్సింగ్, మల్లికార్జున్,రంగయ్య, ఉదయ్ కుమార్, శివశంకర్,శైలేష్, సుదర్శన్ శెట్టి, లక్ష్మీకాంత్ ,మనీష్ ప్రవీణ్ సూరజ్ పద్మ హైదరాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ,రిటైర్డ్ ఎల్ఐసి ఎంప్లాయ్ కృష్ణయ్య, వెంకట్ రాములు,దేవేందర్, పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై కదం తొక్కిన కార్మిక లోకం

**చిన్నంబావి,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి)**
దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ రోజు సిఐటియు, టియుసిఐ, ఏఐటియు, ఐఎన్టియుసి తదితర కార్మిక సంఘాలు, ఆధ్వర్యంలో ఉద్యగ కార్మికులు కదం తొక్కారు చిన్నంబావి మండల చౌరస్తా నుండి తాహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా కదం తొక్కారు.కార్మికులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఆసరగ ఉన్న గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు తొలగించడం చాలా అన్యాయమని అన్నారు జి రాంజీ పథకాన్ని రద్దు చేసి గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని.అన్నారు.అంగన్ వాడీలకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని గ్రామ పంచాయితీ కార్మికుల పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచి నెల నెల నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని అన్నారు. హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నెలనెలా నేరుగా వేతనాలు చెల్లించాలని సూచించారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజు, రామకృష్ణ, వెంకటేష్, అక్తర్ బాషా, అభిశాలి, బి. గోవిందమ్మ, కే. గోవిందమ్మ, లక్ష్మీదేవమ్మ, రాధ, బాలమణి గ్రామపంచాయతీ వర్కర్లు ఎం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు




# చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత



**ధన్వాడ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులు చదువుకుంటుండగా ప్రస్తుతం ఒక్క ఉపాధ్యాయురాలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది

ఈ నేపథ్యంలో చర్లపల్లి 7వ వార్డు సభ్యుడు మొగులయ్య పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఎలా బోధించగలరని ప్రశ్నించారు ఈ విషయాన్ని గతంలోనే మండల విద్యా అధికారి (ఎంఈఓ) దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని తెలిపారు

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పై అధికారులు తక్షణమే స్పందించి అదనపు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామపెద్దలు గ్రామస్తులు కోరుతున్నారు

# అపర సంజీవినిల 108 అంబులెన్స్ సేవలు

**ఆపదలో ఆదుకుంటున్న 108 అంబులెన్స్ లు**
**ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి**

**కృష్ణ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి/ 12/2027**
కృష్ణ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్సు అత్యుత్తమంగా పనిచేస్తున్నాయని అపర సంజీవనిల ఆదుకుంటున్నయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి పేర్కొన్నారు. కృష్ణ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించారు. 108 అంబులెన్స్ లో ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు.102 అమ్మఒడి అంబులెన్సులు గర్భిణీ స్త్రీలను ప్రసవ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర ఉచితంగా దించడం జరుగుతుంది, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్స్ ద్వారా ప్రజలకు వైద్య సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సునీల్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శివ రాజు పైలెట్, అనిల్ పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి.

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం.**
**కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి.**
**టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలి. ఈ చట్టాలు కార్మిక వర్గానికి, దేశ రైతంగానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని అందుకే వీటిని రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ గురువారం నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్మిక కర్షక ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికుల హక్కులు కాలరాయబడతాయి, ఉద్యోగ భద్రత కోల్పోతారు, పని గంటలు పెరుగుతాయి, వేతనాలు మరియు సామాజిక భద్రత హక్కులు తగ్గిపోతాయి.ప్రత్యేకంగా సంఘటిత మరియు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది కార్మికులకు ఈ లేబర్ కోడ్స్ శాపంగా మారనున్నాయి. యూనియన్ హక్కులను నిర్వీర్యం చేయడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం, కాంట్రాక్ట్ విధానాన్ని ప్రోత్సహించడం వంటి నిబంధనలు కార్మిక వ్యతిరేక ధోరణిని స్పష్టంగా చూపిస్తున్నాయి.కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు ఈ లేబర్ కోడ్స్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మికుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, సంప్రదింపులు లేకుండా తీసుకొచ్చిన ఈ చట్టాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రభుత్వం కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాలని, ఉన్న కార్మిక చట్టాలను బలోపేతం చేయాలని, లేబర్ కోడ్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని అన్నారు.




ఈ డిమాండ్‌ను పట్టించుకోకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు.
టీయూసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింహా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గోవిందా రాజు అధ్యక్షత వహించగా సమ్మె కు మద్దతుగా పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామి రెడ్డి, సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్, జిల్లా నాయకులు కాశీనాథ్, ఏఐయూకెఎస్ జిల్లా కార్యదర్శి యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ఏఐపికెఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజలయ్య గౌడ్, మాట్లాడారు. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, ఆశ వర్కర్స్, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కార్మిక ప్రదర్శన ధర్నా చౌక్ నుండీ పాత బస్టాండ్ మీదుగా నర్సి రెడ్డి చౌక్ చేరుకొని ముగించారు.

# బాలికలు సమయస్ఫూర్తితో ఆలోచించి జీవితంలో రాణించాలి

**-జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి**

నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా సృజనాత్మకత, సమయస్ఫూర్తి,వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ పేర్కొన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండలపరిధిలోని నాగనూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ,తరగతి విద్యార్థినులఫేర్వె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయనహాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ,రాబోయే పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు వంటివని పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి,మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రతి బాలిక తనలోని ప్రతిభను గుర్తించి,సృజనాత్మకతను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి విద్యార్థి దశలోనే క్రమశిక్షణను,పట్టుదలను,సానుకూల దృక్పథంఅలవర్చుకుంటే లక్ష్యం సులభమవుతుందనికష్టకాలంలో నిరుత్సాహపడకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందడుగు



వేయగలిగినవారే జీవితంలో రాణిస్తారన్నారు.మహిళా విద్య సమాజాభివృద్ధికి కీలకమని చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,కే.జీ.బీ.వీ ప్రత్యేకాధికారి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు కాల రాస్తున్న బిజెపి విధానాలపై ఉద్యమించాలి.

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.సిఐటియు,ఏఐకేఎస్ ఏఐఏ వర్కర్ యూనియన్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి పాత బ్యాంకు ఎదురుగా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి,సీఐటీయూ మండల కన్వీనర్ బాల గౌడు, గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాత్విక సమ్మె నిర్వహించడం జరుగుతుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక, రైతు ,కూలి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాచిందన్నారు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు.విద్యుత్ చట్టం సవరణ చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి,సీఐటీయూ మండల కన్వీనర్ బాలగౌడ్, గోపాల్దిన్నె గ్రామ సర్పంచ్ మహిళా సంఘం జిల్లా కోశాధికారి కవిత, ఉపాధ్యక్షురాలు రేణుక, సిఐటియు మండల నాయకులు ఆశన్న,బాలకృష్ణ చారి,రంగస్వామి,రాముడు, రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్,ఈశ్వర్,
కేవీపీస్ రవి ప్రసాద్, నవీన్ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సుగుణ బాయ్ ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుజాత,హాస్పిటల్స్ అంగన్వాడి టీచర్లు ఆయాలు నాయకురాలు పార్వతమ్మ వివిధ కార్మిక రంగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లో వివక్ష వద్దు!

**- జీఓ252 సవరణ చేసి అందరికీ కార్డులు మంజూరు చేయాలి**
**- మహబూబ్‌నగర్ డెస్క్ జర్నలిస్టుల డిమాండ్**




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ--252ను సవరించి డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డెస్క్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్‌నగర్ ప్రెస్‌క్లబ్‌లో డెస్క్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ అంశంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎడిషన్ సెంటర్లకు నాలుగు అక్రిడిటేషన్ కార్డులకే పరిమితం చేస్తామన్న నిర్ణయం అన్యాయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన విధానాన్ని కొనసాగిస్తూ డెస్క్‌లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు.
పత్రికల సర్క్యులేషన్‌ను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల చిన్న పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**డెస్క్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక**

ఈ సమావేశంలో డెస్క్ జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా మల్లెల విష్ణువర్ధన్‌రెడ్డి (సాక్షి), కోశాధికారిగా రవి (వార్త)ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిన్నకుర్మయ్య (సాక్షి), వెంకటేష్ (ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శులుగా బి. వెంకటగిరి (ఫ్రీలాన్స్), ఎ. విష్ణు (నమస్తే తెలంగాణ) ఎంపికయ్యారు.
కమిటీ సభ్యులుగా నవీన్ చారి (సాక్షి), నవీన్ (ఆంధ్రజ్యోతి), పరమేష్ (తెలుగుప్రభ), బి. శివకుమార్ (నమస్తే తెలంగాణ), జగదీశ్ (సూర్య) ఉన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా జమ్మన్న (ఆంధ్రజ్యోతి), శ్రీనివాస్ యాదర్ (నవ తెలంగాణ)లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి తిరుపతయ్య, సాక్షి ఎడిషన్ ఇన్‌చార్జి హరిప్రసాద్‌తో పాటు వివిధ పత్రికల సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు.

# ఐదు లక్షల ఎల్ఓసి కాపిని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12:**
ఎమర్జెన్సీ ఆపరేషన్ కొరకు ఐదులక్షల ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ పట్టణానికి చెందిన వెంకటేశ్వరమ్మ ఆపరేషన్ కొరకు5,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీని గురువారం రోజున ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీచల్లా వెంకట్రాంరెడ్డి కర్నూల్ క్యాంప్ ఆఫీస్ దగ్గర కుటుంబ సభ్యులకు అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



# బిజెపి పార్టీ అనుసరిస్తున్న ఉద్యోగ,కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సమ్మె

**చిన్నంబావి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా గురువారం చిన్నంబావి మండల కేంద్రంలో సిఐటియు, టియుసిఐ, ఏఐటియు, ఐఎన్టియుసి తదితర కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లిన కార్మికులు అనంతరం చౌరస్తా సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వెంకటేష్, అక్తర్ భాషా, అంగన్వాడీ టీచర్ బి. గోవిందమ్మ, భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ -- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మికల.నిరసనసభలో మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా ఉద్యోగ కార్మిక రైతంగ వ్యతిరేక విధానం నిరసిస్తూ ఈరోజు దేశ వ్యాప్తంగా 30 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్నారని తెలియజేశారు. దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్న బిజెపి ప్రభుత్వం మొండిగా ధనవంతులకు దండిగా ఆదాయం సమకూర్చే విధానాలలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్స్ వచ్చాయని ఎద్దేవ చేశారు. అయినా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేటు శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. కార్మిక వర్గంపై రైతాంగంపై గ్రామీణ వ్యవసాయ కార్మికులపై భారాలు వేస్తున్నది .పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకోవచ్చింది దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నది చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఈ లేబర్ కోడ్ లు తీసుకువచ్చింది 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చాలని చూస్తుంది వేతనాలు నిర్ణయించే పద్ధతిని చర్చల ద్వారా కాకుండా ఏకపక్షంగా నిర్ణయించే పద్ధతిని తీసుకువచ్చింది యూనియన్లలో గుర్తించే విషయంలో అనేక మార్పులు తెచ్చింది .ఆయా పరిశ్రమల్లో అడ్వైజరీ బోర్డు తెస్తామని కోడ్ లో పొందుపరిచింది సామాజిక భద్రతపై దాడి చేస్తుంది పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటివిటీ చట్టాల్లో అనేక మార్పులు చేసి యజమానుల దయ దక్షిణాలపై కార్మికులు ఆధారపడేలా చేస్తుంది .మహిళలను ప్రమాదకరమైన పనులలో రాత్రి వేళల్లో పని మరి చేయించవద్దని గత చట్టాల్లో ఉన్నప్పటికీ నేడు వాటిని రద్దుచేసి పురుషులతో సమానంగా రాత్రింబవళ్లు పనిచేయాలని పద్ధతిని తీసుకువచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పుచెప్పేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. కోట్ల రూపాయల ప్రజల డబ్బుతో రైల్వే స్టేషన్స్ ఆధునికరించి పెట్టుబడిదారులకు ప్రైవేట్ పరం చేయడానికి పూనుకున్నది. పేద ప్రజల భూములను లాక్కోవడానికి తెచ్చిన మూడు నల్ల చట్టాలను సంవత్సరం పైగా చలికాలం వర్షాకాలం ఎండాకాలం తట్టుకొని నిలబడి రైతులపోరాటం వల్ల ప్రభుత్వం వెనక్కి తీసుకొచ్చినప్పటికీ



ఇతర రూపాలలో రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుంది. విత్తన చట్టం 2025 ముసాయిదా విద్యుత్తు సవరణ బిల్లు విబిజి రాంజీ చట్టం ఇతర చట్టాలలో ముందుకు తెచ్చింది. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పోరాడితే రాతపూర్వకంగా హామీ ఇచ్చిన నేటికి నెరవేర్చలేని బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది అన్నారు.దీని ఫలితంగా జీవనోపాధి కోసం నగరాలకు వలసలు పెరుగుతున్నాయి నేడు జాతీయ వ్యవసాయం మార్కెట్ ముసాయిదా పత్రం ద్వారా రద్దయిన చట్టాలలోని అంశాలను ముందుకు తెస్తూ రైతాంగం పై దాడి చేస్తున్నది స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నది ఈ విధానాల ఫలితంగా ఏటా పదివేల మంది రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి వాటి సవరణకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలని అనే రసాలు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం పెరచెను పెడుతున్నది కార్పొరేటర్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు వివిధ ట్యాక్సీ ల పేరుతో రద్దు చేస్తున్నది ప్రభుత్వం రైతాంగానికి మాత్రం రుణమాఫీ చేయడానికి చేతులు రావడం లేదు అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజుదేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తా ఉన్నాం. ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసే కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు వ్యవసాయ కార్మికులకు పెద్ద ఎత్తున పాల్గొన్న అందరికీ విప్లవ జేజేలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దూరి వెంకటేష్ పాల్గొని సంపూర్ణ మద్దతు చేశారు.రాజు, రామకృష్ణ, వెంకటేష్, అక్తర్ భాషా, అభిశాలి, అంగన్వాడీ టీచర్ బి. గోవిందమ్మ, ఆశ వర్కర్లు లక్ష్మీదేవి, అమ్మ రాధ, అంగన్వాడీ ఆయలు బాలమణి, భవన కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు యం.ఎల్లయ్య.తదితరులు.ప్రసంగించారు,పాల్గొన్నారు .

# ఫిబ్రవరి 17న గీతా కార్మికుల సమ్మె విజయవంతం చేయాలి.

### గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్రయ్య గౌడ్

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమాన్ని 5000 కోట్లు కేటాయించాలని గీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్రయ్య గౌడ్ అన్నారు.గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరాహార దీక్ష తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17వ తారీఖున హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర వేలాదిమంది గీత కార్మికులచే నిరాహార దీక్ష జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వేలాది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్ర గౌడ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని ఇచ్చిన వాగ్దానాలు అమలుకై ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ లో నిరాహార దీక్ష చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర బడ్జెట్లో కార్మికులకు 5000 కోట్లు కేటాయించాలి గీత అభివృద్ధి చేసే ప్రతి కార్మికునికి కాటమయ్య రచన కవచం ఇవ్వాలి ప్రతి కార్మికునికి 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలి



అలానే 2000 పెన్షన్ ఇస్తున్నటువంటి వారికి 4000 పెంచాలి పెండింగ్ ఎక్స్ చేసే డబ్బులు వెంటనే చెల్లించాలి ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలి చెట్ల పెంపకాన్నికై ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం ప్రతి సొసైటీ కి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలి కల్లులోని పోషకాలను ఆరోగ్యానికి మంచిదని ప్రభుత్వమే ప్రచారం చేయాలి లిక్కర్ షాపుల్లో 25% రిజర్వేషన్ అమలు చేయాలి కల్లు షాపులపై ఎక్సైజ్ దాడులు ఆపాలి కవితల డిమాండ్లతో నిరాహార దీక్ష జరుగుతుంది కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ సందర్భంగా కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్రయ్య గౌడ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు బసవరాజ్ గౌడ్ మాన్గొడ్ వెంకన్న గౌడ్, బాలగౌడ్ రామన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలి

- కళాశాల ప్రిన్సిపల్ రవిపరంగి
- విజయవంతంగా ముగిసిన శీతాకాల ప్రత్యేక శిబిరం




**అచ్చంపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి )**
విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక సేవలో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు ఏర్పడుతాయని కొండనాగుల కళాశాల ప్రిన్సిపాల్ రవి పరంగి పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొండనాగుల శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ త్రీల ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు చూడేళ్లగడ్డ సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ రవి పరంగి పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీలత రమేష్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని సర్పంచ్ స్పష్టం చేశారు . గ్రామంలో పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక సేవలు చేయడం ద్వారా భవిష్యత్తులో, నాయకత్వ లక్షణాలు.. సమాజంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవిపరంగి వ్యాఖ్యానించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటరీలకు సర్టిఫికెట్లు షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ విష్ణు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి జాన్ బాబు, డాక్టర్ ఆర్ వెంకటయ్య, ఆధ్యాపకులు ఆద్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటరీలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని రామాపురం గ్రామంలో కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బత్తిని బాలయ్య వయసు 39 సంవత్సరాలు వారి కుటుంబానికి డిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురగువుని నిర్మల నిరంజన్ గౌడ్ గురువారం రోజు మృతి చెందిన కుటుంబ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చనిపోయిన బాధితుని కుటుంబ సభ్యులను ఎలా చనిపోయారని విషయాలు తెలుసుకొని వారికి తోచినంత ఆర్థిక సహాయం కింద 50 కేజీల బియ్యం 5000 రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు. మన గ్రామంలో ఆపదలో ఉన్న వ్యక్తులను టిఆర్ఎస్ పార్టీ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు గ్రామంలో వినాయక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా గ్రామ ప్రజలకు వివరించారు స్థానిక సమస్యల పైన గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము గోపాల్ యాదవ్ ఉప సర్పంచ్ పరిశ్రమముడు వార్డు సభ్యులు బుజ్జిలో శేఖర్ రెడ్డి రాజు రామస్వామి యాదవ్ హాకుమారి దర్గయ్య ఆడం నిరంజన్ గడ్డం మల్లేష్ చాకలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)

ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కలిగి మానసికంగా ధృడంగా తయారవ్వాలనీ అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హాక్ అన్నారు. నారాయణ పేట మినీ స్టేడియంలో గురువారం జిల్లా స్థాయి సీఎం క్రీడా పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బాల్య దశ నుండే క్రీడల పట్ల ఆసక్తి కల్గి ఉండాలని దాని వలన శారీరకంగా మానసిక ధృఢంగా తయారు అవుతారని ఆరోగ్యకర సమాజ నిర్మాణం అవుతుందని తెలపారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ సదాశివారెడ్డి మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలో ముఖ్యమంత్రి ద్వారా క్రీడలశాఖ మంత్రి ఆధ్యర్యంతో స్థానిక ఎమ్మెల్యే పర్నికా రెడ్డి పర్యవేక్షణలో క్రీడల అభివృద్ధి జరుగుతుందని, దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. డి వై ఎస్ ఓ వెంటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రోత్సాలంతో అన్ని క్రీడలలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధిస్తున్నావని తెలుపారు.

ఈ కార్యక్రమం లో సాయంత్రం ఖోఖో మరియు వాలీబాల్ పోటీలలో వాలీబాల్ బాలుర ఊట్కూర్ మండలం బాలికలు గుండుమల్ బాలురు మద్దూర్ బాలికలు కృష్ణ మండల గెలుపొందారు.

ఈ కారక్రమంతో ఎస్ జీ ఎఫ్ సెక్రటరి శ్రీనివాస్ రెడ్డి ఏ ఎం సీ డైరెక్టర్ శరణప్ప, సీఎం కప్ ఇంచార్జ్ సాయినాథ్, వ్యాయామ ఉపాద్యాయులు రత్నయ్య, నర్సిములు, బాల్ రాజ్, వెంకటేష్, వెంకటప్ప, రామకృష్, శ్రీధర్, అనంతసేన, రాజేశ్వరి, పారిజాత, సొమ్మి నర్సింహరెడ్డి, హోరాలి బీరప్ప, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

